News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :202 | ఖమ్మం | మంగళవారం సెప్టెంబర్ 2, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## హరీశ్, సంతోష్‌ల అవినీతి వల్లే కేసీఆర్‌కు మరక



- వారి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది సీఎం రేవంత్‌రెడ్డి
- భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు
- కేసీఆర్‌కు తెలంగాణ ధ్యాసే తప్ప.. తిండి, డబ్బు ధ్యాస ఉండదని వెల్లడి

: కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై

వివరాలు 2లో..

### సీబీఐ విచారణ
## ఆపాలని చెప్పలేం

- కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో నిరాశ
- కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణ జరిపిస్తామన్న సీఎం
- సీబీఐ విచారణ ఆపాలంటూ హైకోర్టులో కేసీఆర్, హరీశ్ పిటిషన్
- తక్షణ విచారణకు నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం
- పిటిషన్‌పై రేపు విచారణ జరుపుతామని స్పష్టీకరణ
- చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని ఆదేశించలేమన్న హైకోర్టు



కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణను నిలిపివేయా లని కోరుతూ బీఆర్ ఎస్ అధినేత, మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా తమపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా

వివరాలు 2లో..




## వర్షపు నీటిలో ఎర్రగడ్డ పాఠశాల...
# చదువు సాగేదెట్ల

- పాఠశాల మైదానంలో నిల్వ ఉన్న వర్షపు నీరు.
- పాఠశాల గదులలో దోమల స్వైర విహారం..
- భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు.
- పట్టించుకొని ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు.
- శాశ్వత పరిష్కారం కోసం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని వేడుకోలు.

సీకే న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు, సెప్టెంబర్ 1: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో భారీగా వరద నీరు నేరుగా పాఠశాల మైదానంలో చేరి చెరువును తలపిస్తుంది. దీంతో దోమల వ్యాప్తి చెంది పాఠశాల గదిలోనే స్వైర విహారం చేస్తున్నాయి..దీంతో పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీజనల్ వ్యాధులతో ప్రజల సతమతం అవుతుంటే, పాఠశాలలోని విద్యార్థుల చదువు సాగేది ఎట్లా అని వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు..ఇటు ప్రజా ప్రతినిధులు కానీ, అటు ప్రభుత్వ అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో సమస్యలకు నిలయంగా ఆ పాఠశాల దర్శనం ఇస్తుంది. ప్రతి ఏటా ఇలా జరుగుతున్నప్పటికీ అప్పటికప్పుడు ప్రత్యామ్నాయంగా నీటిని బయటికి పంపి చేతులు దులుపుకుంటున్నారు. ఓవైపు ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితులు కనిపించకపోవడం గమనార్హం..!ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టి పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## యుద్ధం ముగియాలి.. శాంతి నెలకొనాలి



ఉక్రెయిన్ సంక్షోభంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తన వైఖరిని మరోసారి ప్రపంచ వేదికపై స్పష్టం చేశారు. యుద్ధానికి త్వరగా ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అన్నారు. చైనాలోని తియాంజిన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా సోమవారం ఇరువురు నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ,

వివరాలు 2లో..

- ఎస్‌సీఓ సదస్సులో పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ
- యుక్రెయిన్ యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని స్పష్టీకరణ
- శాంతి స్థాపన యావత్ మానవాళి ఆకాంక్ష అని వ్యాఖ్య
- భారత్ ప్రయత్నాలను అభినందించిన రష్యా అధ్యక్షుడు పుతిన్
- భేటీకి ముందు జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడిన మోదీ

# కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపండి

- కేంద్ర హోం శాఖకు లేఖ రాసిన రాష్ట్ర ప్రభుత్వం!
- జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా దర్యాప్తునకు సూచన
- తెలంగాణలో సీబీఐకి ఎలాంటి అడ్డంకులు లేవన్న సీఎం రేవంత్‌రెడ్డి




కాళేశ్వరం బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యల అంశాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకి అప్పగించే ప్రక్రియ వేగం అందుకొంది. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ ప్రారంభమవగా అర్ధరాత్రి దాటిన తర్వాత మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... కమిషన్ నివేదికపై తదుపరి చర్యలకు కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు ప్రకటించగా, సభ ఆమోదించింది. సోమవారం ఇందుకు సంబంధించిన లేఖను కూడా కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలిసింది. నీటిపారుదల శాఖ అధికారులు, మంత్రి అనుమతి తర్వాత ముఖ్యమంత్రి ఆమోదం సైతం తీసుకొని రాష్ట్ర హోం శాఖ నుంచి కేంద్ర హోం శాఖకు లేఖను పంపినట్లు సమాచారం. "కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనుల్లో

వివరాలు 2లో..

### చంద్రబాబు, పవన్, కేసీఆర్, జగన్‌కు విజ్ఞప్తి చేస్తున్నా...
## తెలుగువాడికి అవకాశం వచ్చింది

- ఉప రాష్ట్రపతి బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి
- రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలు పక్కన పెట్టాలన్న రేవంత్ రెడ్డి
- ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతివ్వాలన్న ముఖ్యమంత్రి

వివరాలు 2లో..



### సీబీఐ పేరిట కాళేశ్వరాన్ని
# ఎండబెట్టే కుట్ర

- గోదావరి జలాలను ఏపీకి తరలించేలా సీఎం రేవంత్ సహకారం
- కేటీఆర్ విమర్శ.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపు

: సీబీఐ విచారణ పేరిట కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకు ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలపై రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ అగ్రనాయకత్వం వ్యాఖ్యలు ఒక తీరుగా ఉంటే.. సీఎం తీరు మరోరకంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డిపై ఈగ కూడా వాలకుండా భాజపా ప్రభుత్వం కాపాడుతోందని,

వివరాలు 2లో..




## మోదీకి 'దొంగతనాలు' అలవాటే

- ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఫైర్
- 'ఓట్ల చోరీ' ద్వారా బీహార్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్న ఆరోపణ
- మోదీకి దొంగతనం చేయడం అలవాటంటూ తీవ్ర వ్యాఖ్యలు
- ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- త్వరలోనే డబుల్ ఇంజన్ ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం
- పట్నాలో 'వోటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో ప్రసంగం

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ'కి పాల్పడి గెలవాలని మోదీ ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్రంగా

వివరాలు 2లో..



## యుద్ధం ముగియాలి..
# శాంతి నెలకొనాలి

"యుక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి ఇటీవల జరుగుతున్న ప్రయత్నాలను మేం స్వాగతిస్తున్నాం. ఇందులో భాగస్వాములైన అన్ని పక్షాలు నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాం. ఈ ఘర్షణను వీలైనంత త్వరగా ముగించి, ప్రాంతీయంగా శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే మార్గాలను

మనం కనుగొనాలి. ఇది యావత్ మానవాళి పిలుపు" అని స్పష్టం చేశారు.మోదీ వ్యాఖ్యలకు పుతిన్ కూడా సానుకూలంగా స్పందించారు. ఎస్‌సీఓ సదస్సులో తన ప్రసంగం సందర్భంగా, ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారంలో భారత్, చైనా వంటి వ్యూహాత్మక భాగస్వాములు అందిస్తున్న సహకారాన్ని తాము ఎంతగానో గౌరవిస్తున్నామని పుతిన్ పేర్కొన్నారు. గత నెలలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కుదిరిన అవగాహనలు ఉక్రెయిన్‌లో శాంతికి మార్గం సుగమం చేశాయని ఆయన ప్రస్తావించారు.

ఈ భేటీ తర్వాత ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, పుతిన్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని తెలిపారు. వాణిజ్యం, ఎరువులు, అంతరిక్షం, భద్రత, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించామని వెల్లడించారు. "ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారంతో సహా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై మేం అభిప్రాయాలు పంచుకున్నాం. మన ప్రత్యేక, విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వానికి కీలక స్తంభంగా నిలుస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

మరోవైపు, ఎస్‌సీఓ సదస్సు కోసం చైనాకు వచ్చిన వెంటనే శనివారం ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఫోన్ చేయడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, యూరప్ నేతలతో వాషింగ్టన్‌లో జరిగిన చర్చల వివరాలను జెలెన్‌స్కీ ప్రధానికి వివరించారు. ఈ సంక్షోభ పరిష్కారానికి అవసరమైన ప్రయత్నాలు చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఎస్‌సీఓ సదస్సు వేదికగా రష్యాకు సరైన సంకేతాలు పంపుతామని మోదీ ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## మోదీకి 'దొంగతనాలు' అలవాటే

విమర్శించారు. బీహార్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే మోదీ, అమిత్ షా ఇద్దరూ కలిసి ప్రజలను అణచివేస్తారని హెచ్చరించారు.పాట్నాలో విపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో ఖర్గే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మోదీకి 'చోరీ' చేయడం ఒక అలవాటుగా మారింది. ఓట్లు దొంగిలించడం, డబ్బు దొంగిలించడం, బ్యాంకులను దోచుకున్న వారికి అండగా నిలవడం వంటివి ఆయనకు అలవాటే" అని ఆరోపించారు. బీహార్ ఎన్నికలను ఎలాగైనా గెలవడానికి మోదీ ఓట్లను దొంగిలించే ప్రయత్నం చేస్తారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.త్వరలోనే ఎన్‌డీఏ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారం కోల్పోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. త్వరలో ఏర్పడబోయే ప్రభుత్వం పేదలు, మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాలదే అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఈ యాత్రను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు జరిగినా, బీహార్ ప్రజలు వెనక్కి తగ్గలేదని ఖర్గే పేర్కొన్నారు.

### చంద్రబాబు, పవన్, కేసీఆర్, జగన్‌కు విజ్ఞప్తి చేస్తున్నా...
## తెలుగువాడికి అవకాశం వచ్చింది

ఉపరాష్ట్రపతిగా తెలుగు వ్యక్తిని గెలిపించుకునే అవకాశం వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మద్దతు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులకు ఆయన విజ్ఞప్తి చేశారు. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కన పెట్టి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి" అని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని తెలిపారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యం ఉందని అన్నారు.

రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే అజెండాతో ఎన్డీయే అభ్యర్థిని నిలబెట్టిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపిందని చెప్పారు. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చని, కానీ తెలుగు వ్యక్తికి అవకాశం వచ్చిందని వ్యాఖ్యానించారు.

## కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపండి

అవినీతి, అక్రమాల కారణంగా ప్రజాధనం భారీగా దుర్వినియోగమైనట్లు వచ్చిన ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరిపి జులై 31న నివేదిక సమర్పించింది. బ్యారేజీల నిర్మాణంలో జరిగిన తప్పులు, అవకతవకలను కమిషన్ వెలుగులోకి తెచ్చింది. అనేక లోపాలు, అక్రమాలను గుర్తించింది. కొన్ని తీవ్రమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి ఉన్నాయి. రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం మేరకు నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి చర్చించాం. గతంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ(ఎన్డీఎస్ఏ) కూడా దర్యాప్తు జరిపి మేడిగడ్డ బ్యారేజి వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్, నాణ్యత తదితర కారణాలని పేర్కొంది. ఈ అంశాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సిన అవసరాన్ని ఎన్డీఎస్ఏ, న్యాయ విచారణ కమిషన్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖల ప్రమేయం ఉన్నందున సీబీఐ దర్యాప్తు జరపాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించగా... శాసనసభ ఆమోదించింది" అంటూ లేఖలో పేర్కొన్నట్లు సంబంధితవర్గాల ద్వారా తెలిసింది. శాసనసభ నిర్ణయాన్ని అమలు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా సోమవారమే లేఖను కేంద్ర హోం శాఖకు పంపి... సీబీఐ విచారణ నిర్ణయాన్ని తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

**అంగీకరిస్తే... మళ్లీ దర్యాప్తు**

సీబీఐ విచారణకు కేంద్ర హోం శాఖ అంగీకరిస్తే కాళేశ్వరం బ్యారేజీలపై దర్యాప్తు మళ్లీ ప్రారంభం అవుతుంది. మేడిగడ్డ బ్యారేజీలో చేసిన పనికి చెల్లించిన బిల్లులు, ఈ మొత్తం అంతిమంగా ఎవరికి, ఎంత చేరిందన్న అంశంపై మరింత లోతుగా దర్యాప్తు చేయించాలని కమిషన్ సిఫార్సు చేసింది. కాళేశ్వరం ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పైన కూడా దర్యాప్తునకు సూచించింది. మేడిగడ్డ బ్యారేజి ఏడో బ్లాక్‌ను తిరిగి నిర్మించడంతోపాటు బ్యారేజి మరమ్మతులకయ్యే ఖర్చును నిర్మాణ సంస్థే భరించాలంది. అన్నారం, సుందిళ్ల నిర్మాణ సంస్థలకు సైతం ఇదే సిఫార్సు చేసింది. దీంతోపాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చర్య తీసుకొనే స్వేచ్ఛ ప్రభుత్వానికి ఉందని కూడా పేర్కొంది. మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లను తప్పు పట్టింది. ఐఏఎస్ అధికారులు, ఇంజినీర్లపైనా చర్యలకు కమిషన్ సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో సీబీఐ రంగంలోకి దిగితే పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అన్న ఆందోళన ఇంజినీర్లలో మొదలైంది.

**ఇది నిరంతరం సాగే ప్రక్రియ: సీఎం రేవంత్‌రెడ్డి**

తెలంగాణలో కేసుల విచారణ చేపట్టడానికి సీబీఐకి అడ్డంకులేమీ లేవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. సోమవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... "నేను సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పలు కేసుల విచారణకు అనుమతివ్వాలని దస్త్రాలు వస్తే వెంటనే సంతకం చేసి ఆమోదం తెలిపా. ఇది నిరంతరం జరిగే సాధారణ ప్రక్రియ. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాలపై విచారణ చేయాలని సీబీఐని కోరుతూ రాష్ట్ర శాసనసభ నిర్ణయించినందున అవరోధం ఏమీ ఉండదు" అని పేర్కొన్నారు. తెలంగాణలో సీబీఐ నేరుగా విచారణలు చేపట్టకూడదని గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది కదా... అని ముఖ్యమంత్రిని మీడియా అడగ్గా పైవిధంగా ఆయన సమాధానమిచ్చారు. "సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా, ఏ కేసులోనైనా సీబీఐ విచారణ చేయాలంటే కోర్టు ఆదేశం లేదంటే సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాస్తే సరిపోతుంది.

# తక్షణ సాయం రూ.10 కోట్లు

భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాల కలెక్టర్లకు తక్షణ ఉపశమనం కింద రూ.10 కోట్లు, సాధారణ నష్టం చోటుచేసుకున్న జిల్లాల కలెక్టర్లకు రూ.5 కోట్ల చొప్పున విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ముున్ముందు అకాల వర్షాలు, వరదలు తరచూ సంభవించే ప్రమాదముందని... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండటంతోపాటు విపత్తుల సమయంలో తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో భారీ వర్షాలు, వరదలతో చోటుచేసుకున్న నష్టంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కామా రెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కుము రంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సహాయక చర్యలను వేగవంతం చేయాల ని, పరిహారాలను వెంటనే విడుదల చేయాలని సూచించారు.

కేంద్రం నుంచి పరిహారం అందకపోవ డంపై ఆరా రాష్ట్రంలో గతేడాది సంభవించిన వరదలతో కలిగిన నష్టాలకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై సీఎం ఆరా తీశారు. గతేడాదితోపాటు ప్రస్తుతం వివిధ శాఖల పరిధిలో వాటిల్లిన నష్టాలపై వేర్వేరు నివేదికలను 2 రోజుల్లోగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ రెండు నివేదికలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం ఈ నెల 4న దిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులకు అందజేస్తుందని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు చేయడంలో అధికారులు అలసత్వం చూపడంపై సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని శాఖలు ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని, సకాలంలో వినియోగ పత్రాల(యూసీ)ని సమర్పించాలని స్పష్టంచేశారు.

**నీటి వినియోగదారుల సంఘాలపై...**

వరదలతో రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులు, కుంటలకు గండ్లు పడ్డాయని అధికారులు వెల్లడించా... "చిన్న నీటిపారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్, ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకుని వాటి పునరుద్ధరణ చేపట్టాలి. గతంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీల వారీగా నీటి వినియోగదారుల సంఘాలుండేవి. వాటికి సంబంధించిన నిబంధనలు పరిశీలించాలి. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్లు నూతన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలి. దానిపై మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాం" అని సీఎం పేర్కొన్నారు.

ప్రాథమిక అంచనా ప్రకారం 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖాధికారులు తెలపగా... వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు.

### సీబీఐ పేరిట కాళేశ్వరాన్ని
## ఎండబెట్టే కుట్ర

- మొదటి పేజి తరువాయి

కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు అడగ్గానే సీఎం రేవంత్‌రెడ్డి సీబీఐ విచారణకు అంగీకరించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను సమర్థంగా తిప్పిగొట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. మండల, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు ఆందోళనలు నిర్వహించాలన్నారు. పార్టీ నేతలతో కేటీఆర్ సోమవారం ఉదయం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. "సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, భారత రాష్ట్ర సమితిలపైనే దాడి జరగడం లేదు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి, మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు మోదీ, చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు తెరతీశారు. భాజపా, కాంగ్రెస్‌లు తెలంగాణలో కలిసి పనిచేస్తున్నాయనడానికి ఇదే నిదర్శనం. న్యాయస్థానాలపై మాకు నమ్మకం ఉంది. ఈ కుట్రలను ధైర్యంగా ఎదుర్కొంటాం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

### హరీశ్, సంతోష్‌ల అవినీతి
## వల్లే కేసీఆర్‌కు మరక

- మొదటి పేజి తరువాయి

విరుచుకుపడ్డారు. "కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చింది. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోంది.

కేసీఆర్‌ను నిజాం.. నిజాం అంటున్నారు. అవును.. ఆనాడు నిజాం కట్టిన ఉస్మాన్‌సాగర్ నీటినే ఇప్పటికీ వినియోగిస్తున్నారు. అలాగే కాళేశ్వరం కూడా చరిత్రలో నిలిచిపోతుంది. కేసీఆర్‌కు తెలంగాణ ధ్యాస తప్ప.. తిండి, డబ్బు ధ్యాస ఉండదు. అటువంటి నేతపై అభాండాలు వేయడం దారుణం. నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటాను. కేసీఆర్ వంటి గొప్పనేతపై సీబీఐ విచారణ పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎంత? లేకపోతే ఎంత? పెద్దసార్ జోలికి వచ్చాక.. ఎవరినీ వదిలిపెట్టను. నాపై సోషల్ మీడియాలో ట్రోల్ చేసే వారినీ వదిలిపెట్టను. సీబీఐ విచారణలో కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు" అని కవిత విశ్వాసం వ్యక్తంచేశారు. 'కేసీఆర్‌పై ఆరోపణలు చేయడం కాదు.. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే.. నేను చెప్పిన వాళ్లపై విచారణ చేయాలి. మీకూ.. మీకూ ఒప్పందాలున్నాయి కాబట్టే రక్షిస్తున్నారు" అని కవిత.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు.

# సీబీఐ విచారణ ఆపాలని చెప్పలేం

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వాన్ని ఆదేశించాలని వారు తమ పిటిషన్‌లో కోరారు. అయితే, ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టడానికి, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడా నికి హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్‌ను సాధార ణ కేసుల మాదిరిగానే విచారిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది. రేపు ఉదయం 10.30 గంటలకు విచారణ చేపడతామని తెలిపింది. అప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వలేమని కూడా కోర్టు తేల్చి చెప్పింది. విచారణ సందర్భంగా ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత తదుపరి నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపిస్తామని అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై సుదీర్ఘ చర్చ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఇతర రాష్ట్రాల ప్రమేయం ఉన్నందున, సీబీఐ విచారణే సరైనదని ప్రభుత్వం అభిప్రాయపడింది. అసెంబ్లీ తీర్మానం చేసిన మరుసటి రోజే (ఈరోజు) కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టును ఆశ్రయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో రేపు జరగనున్న హైకోర్టు విచారణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## దివ్యాంగుల పెన్షన్ ను రూ.15 వేలు
# పెంచిన ఘనత మా ప్రభుత్వానిదే

- మొదటి పేజి తరువాయి

గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని జాగర్లమూడి గ్రామంలోని సుల్తానాబాద్ కాలనీల్లో పర్యటించి, లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత తీసుకువచ్చేందుకే లబ్ధిదారుల ఇంటి వద్దకే నేరుగా పెన్షన్ మొత్తాన్ని అందిస్తున్నామని తెలిపారు. కేవలం తెనాలి నియోజకవర్గంలోనే 35,563 మందికి రూ. 14.99 కోట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సాధారణ పెన్షన్‌ను రూ. 2,000 నుంచి రూ. 4,000కు, దివ్యాంగుల పెన్షన్‌ను అర్హతను బట్టి రూ. 6 వేలు, రూ. 10 వేలు, రూ. 15 వేలకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు.

వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు వంటి నిస్సహాయ వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దేశంలోనే సామాజిక భద్రతా పెన్షన్లకు అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వితంతువులకు కూడా త్వరలోనే పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

**స్థానిక అభివృద్ధికి హామీ**

ఈ పర్యటనలో భాగంగా మంత్రి నాదెండ్ల మనోహర్ పలు స్థానిక అభివృద్ధి పనులపై హామీ ఇచ్చారు. జాగర్లమూడిలో సదరం క్యాంపు ఏర్పాటు చేస్తామని, పాఠశాల భవనం, పంచాయతీ కార్యాలయం, రహదారుల నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ఈ నెలలో 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తామని, సైడ్ కాలువల ఆధునీకరణ, రక్షిత మంచినీటి సరఫరా వంటి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ, త్వరలో స్మార్ట్ రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ ప్రాంతంలో నిమ్మ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

## ఏపీలో తొలి ఐబీఎం క్వాంటం
# కంప్యూటర్‌కు గ్రీన్ సిగ్నల్

విద్య పరమైన అంశాలకు గానూ ఈకంప్యూటర్ టైమ్ ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. విట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో రూ.6 కోట్ల వ్యయంతో మరో చిన్న క్వాంటం కంప్యూటర్ ను ఏర్పాటు చేయనుంది బెంగుళూరుకు చెందిన స్టార్టప్ సంస్థ క్యూ పై ఏఐ. ఈ మేరకు ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.


## తపస్ ఆధ్వర్యంలో, మన పాఠశాల మన ఆత్మగౌరవం ప్రతిజ్ఞ



సెప్టెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండలలం లోని వివిధ పాఠశాలల్లో,మన పాఠశాల మన ఆత్మగౌరవం,అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ లు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నతమైన విలువలని పెంపొందించడానికి, మరియు దేశం పట్ల భక్తిని,పాఠశాల ఆస్తులను విద్యార్థులు తమ సొంత ఆస్తులుగా భావించాలని, వారిలో విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొందించడానికి సెప్టెంబర్ 1న దేశవ్యాప్తంగా 15 లక్షల పాఠశాలల్లో,మన పాఠశాల మన ఆత్మగౌరవం" విద్యార్థుల చేత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్ తగ్గేలపల్లి కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షురాలు బాలిశెట్టి రేఖ, మండల ఉపాధ్యక్షురాలు అమరేశ్వరి,జిల్లా బాధ్యులు పట్లూరు యాదగిరి, మండల బాధ్యులు రాధా,సరస్వతి, సంధ్యారాణి, స్వరూప రాణి, ప్రధానోపాధ్యాయులు కృపాకర్ రెడ్డి, రఘుపతి,సత్యనారాయణ, సిద్ధి రాములు,ఉపాధ్యాయులు ,సుధాకర్ రెడ్డి, రాజేశ్వర్, మనోహర్ రావు, విజేందర్ రెడ్డి, శారద, భవాని, రమాదేవి, రమ, ఉమామహేశ్వరి, వాణి, రజినీదాస్, మౌనిక, విజయలత, కవిత, శివ, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలు గురించిన సమావేశం..

- మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు గారి ఆదేశాల మేరకు..



మంచిర్యాల నియోజకవర్గం.. సెప్టెంబర్ 1 ( సీ కే న్యూస్)మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసం వద్ద బీసీలకు 42% రిజర్వేషన్ అమలు గురించిన సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు..
ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ ఇంఛార్జ్ శ్రీ రహమత్ హుస్సేన్ గారు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..
అనంతరం పాత్రికేయుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారిని రానున్న స్థానిక ఎన్నికల్లో వారికే మొదటి స్థానం కల్పిస్తామని చెప్పారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



పెబ్బేరు సెప్టెంబర్01 (సి కే న్యూస్)అత్యవసర సమయాలలో వైద్యం చేయించుకొని, దారిద్రరేఖకు దిగువ ఉన్నవారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డిని సంప్రదించగా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఆయన రెఫర్ చేశారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పెబ్బేరు మండల నాయకులు లబ్ధిదారులైనటువంటి బాలరాజుకు రూ.60వేలు, భాస్కర్ రూ.35వేలు, హైమావతి రూ.10 వేల చెక్కులను పెబ్బేరు పట్టణంలో సోమవారం లబ్ధిదారులకు అందజేశారు.దీంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే మెఘారెడ్డికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,బుర్రమోని రాములు యాదవ్,పాతపల్లి మాజీ సర్పంచ్ రవీందర్,మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్,మోతే రాములు,నరసింహ నాయుడు,నాయకులు వినయ్ కుమార్,వడ్డే అంజి,రణధీర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు,సత్యనారాయణ రెడ్డి,శివకుమార్,తిరుపతయ్య,మిర్చి వెంకటేష్,కాటమోని వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నిమ్మల గణేష్ 24వ జన్మదిన సందర్భంగా గణేష్ మండపం దగ్గర అన్నదానం వితరణ.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 1.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలో నిమ్మల గణేష్ 24 వ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు నిమ్మల లలిత స్వామి ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు పురోహితులు వెంకటాచార్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు మీడియా ద్వారా వచ్చిన భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు నిమ్మల లలిత స్వామి తెలియజేసినారు .





# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు.





- వనమా రాఘవేందర్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 01,పాల్వంచ యానంబైల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జేపీఎస్ఎస్ స్కూల్ సీనియర్ అసిస్టెంట్ మధువాణి– మోహన్ రావు దంపతులను సన్మానిస్తున్న బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్. ఆదివారం పాల్వంచ పట్టణంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో సీనియర్ స్కూల్ అసిస్టెంట్ మధువాణి పదవీ విరమణ సన్మాన సభకు వనమా రాఘవేంద్రరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా పాల్వంచ మండలం యానంబైల్ గ్రామంలో జడ్పీఎస్ఎస్ లో సీనియర్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన మధువాణి ని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేఖ్య దంపతులు,బిఆర్ ఎస్ వి జూపెల్లి దుర్గాప్రసాద్, యాదగిరి,మధువాణి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పని తీరుపై నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు....



పెబ్బేరు మండల్ సెప్టెంబర్ /1 ( సి కే న్యూస్)పెబ్బేరు మండల కేంద్రంలోని చెలిమిళ్ల షేర్పల్లి మధ్యలో ఉన్న కొల్లాపూర్ మెయిన్ రోడ్డు బ్రిడ్జ్ లు గత ప్రభుత్వం ప్రజల కష్టాలను గుర్తించి వెంకటాపూర్ షేర్పల్లి బ్రిడ్జిలను 16 కోట్ల రూపాయలను మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు విడుదల చేయించడం జరిగింది.మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు ఆధ్వర్యంలో ఉమ్మడి మండల, పట్టణ పార్టీ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మండల అధ్యక్షులు వనం రాములు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో పనులు వేగవంతం చేసి సగం పనులు పూర్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా ఎక్కడేసిన గొంగళి అక్కడనే ఉందని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లు తమ సొంత ఖర్చులతో బ్రిడ్జి పనులు చేపడితే కమీషన్ల కోసం బిల్లులు చేయడం లేదని విమర్శించారు.ఈ చాతకానీ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం గుంతల్లో తట్టెడు మట్టి ని కూడా వేయలేదని మండిపడ్డారు. కమీషన్ల కోసం పనులు ఆపడం ఎంతవరకు కరెక్ట్ అని, ప్రజల సమస్యలు మీకు పట్టవా అని,మీకు ఓట్ల వేసిన పాపానికి ప్రజలను నరకయాతన పడుతున్నారని మండిపడ్డారు. అయ్యా జూపల్లి గారు ఇదే రోడ్డులో మీ ముఖ్యమంత్రి గారు కూడా వచ్చారు కదా? కనీసం మరి మీ ముఖ్యమంత్రి కన్నా సోయి లేదా? ప్రజల కష్టాలు పట్టవా? మీకు మీ ప్రభుత్వానికి చెప్పండి అంటూ మండిపడ్డారు.కార్యక్రమం లో %దీ=ా% ముఖ్య నాయకులు దిలీప్ రెడ్డి కరుణశ్రీ కర్రే స్వామి పెద్దింటి వెంకటేష్ జగన్నాధం నాయుడు పృద్వీరాజ్ వెంకటేశ్వర్ రెడ్డి విశ్వరూపం మధు సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ యూత్ సభ్యులకు ఐదు వేల రూపాయలు.

- రజక సంఘం సభ్యులకు ఐదు వేల రూపాయలు విరాళం అందజేత.
- డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సొంత నిధులతో.

సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 1. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో బీసీ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ స్నేహ యూత్ సభ్యులకు ఐదు వేల రూపాయలు విరాళం అందజేసినారు.
గ్రామంలో రజక వాడలో రజక సంఘం కమిటీ సభ్యులకు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 5000 రూపాయలు రజక సంఘం మాజీ అధ్యక్షులు బాసాని యాదగిరికి విరాళం అందజేసినారు.
ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మహిపాల్ రెడ్డి రజక సంఘం సభ్యులు సంఘం ఉపాధ్యక్షులు బాసాని శ్రీనివాస్ పోలేపాక నరసింహ రెబ్బాస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.
రజక సంఘం సభ్యులు మరియు స్నేహ యూత్ సభ్యులు మీడియా ద్వారా.
డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డికి ధన్యవాదాలు తెలిపినారు.





## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 1.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కాశీ బీ అనారోగ్యం వలన చనిపోవడం జరిగింది వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ పరామర్శించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని రామచంద్రారెడ్డి వారి సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం హుస్సేన్ కుటుంబానికి అందజేసినారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి, షేక్ నన్నిసాబ్ షేక్ హైదర్ షేక్ రమిల్ షేక్ మీమామ్ మొగిలి పాక రాంబాబు, చెన్నారం మహేష్ మొగిలిపాక పరశు రాములు భాష తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపం దగ్గర బాసాని మమత మధు ఆధ్వర్యంలో అన్నదాన ఏర్పాటు.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 1. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బీసీ కాలనీ లో స్నేహ యూత్ సమక్షంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపం దగ్గర బాసాని మమతా మధు. సాయి ప్రకాష్.నికేష్ కుమార్. కుటుంబ సభ్యులు పాల్గొని గణేష్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. మీడియా ద్వారా మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మహిపాల్ రెడ్డి గ్రామ శాఖ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## విరమణ ఉద్యోగానికి తప్ప సామాజిక సేవకు కాదు.

- ఐ టి సి ఉద్యోగిగా పదవి విరమణ పొందిన కార్మికుడికి ఘన సత్కారం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 01,పదవి విరమణ పొందటం అనేది కేవలం వృత్తికే తప్ప సామాజిక సేవకు కాదని పదవి విరమణ పొందిన అనంతరం విశ్రాంత జీవితంలో అనేక రూపాలలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి తమ జీవితాన్ని సార్థకతం చేసుకోవాలని కార్మిక సంఘం నాయకులు షేక్ అజీమ్, గోనె రామారావు జి ఆర్ కే రెడ్డి అన్నారు సోమవారం ఐటీసీ పి ఎస్ పి డి లో పదవి విరమణ పొందిన ఎం హేమాంబరావు నీ 2006 పర్మనెంట్ ఉద్యోగుల సంఘం తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ పొందే కార్మికులను సత్కరించి వారు చేసిన సేవలను గుర్తు చేసుకోవటం కార్మిక ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. పదవి విరమణ పొందిన కార్మికులు ఎంత కాలం మన పనిచేసే కంపెనీ తో అదేవిధంగా తోటి కార్మికులతో ఏ సంబంధం లేనట్టుగా వ్యవహరించకూడదని వారి సలహాలు సూచనలు అందిస్తూ నూతనంగా ఉద్యోగం పొందిన కార్మికులకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. ఇంతకాలం ఒకే కుటుంబాల కలిసి పనిచేసిన మనలో ఒకరు వైసరీత్యా పదవి విరమణ పొందినప్పటికీ ఆ కుటుంబాల తో మనకున్న సత్సంబంధాలను కొనసాగిస్తూ కార్మికులందరికీ ఒకే కుటుంబం గా నిలవాలని కోరారు. అనంతరం పదవీ విరమణ పొందిన హేమబరావు దంపతులను కార్మికులందరూ శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పత్తి కోటిరెడ్డి పివి రమణ కే రమేష్ రాము సూరిబాబు శ్రీనివాస్ రెడ్డి కృష్ణారెడ్డి రాజబాబు శ్రీనివాస్ రామకృష్ణ తోపాటు 2006 బ్యాచ్ కి చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ




సెప్టెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట.:చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకి ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందినటువంటి ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో డ్రెస్సులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు లతంబర్రావు గ్రామాలలో ఇటువంటి సేవ భావం కలిగి ఉండాలని యూత్ తెలియజేశాడుఇట్టి ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు బెదరమైన అంజి
బెదరమైన సాయి కుమార్.బెదరమైన రజినీకాంత్ బెదరమైన. దుర్గాప్రసాద్ బెదరమైన స్వామి మంగలి సాయికుమార్ దారమైన దేవరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- నిర్దేశిత లక్ష్యం మేరకు ఓపెన్ స్కూల్లో మహిళలను జాయిన్ చేయాలి
- పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన స్థలాలను ఎంపిక చేయాలి
- ఇందిరా మహిళా శక్తిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ – 1:**మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా శక్తిపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, కొత్త స్వశక్తి సంఘాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ రుణాలు, ఏకరూప దుస్తుల కుట్టు పనులు, ఎర్రుపాలెం, కల్లూరులో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు, పెట్రోల్ బంక్ ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షిస్తూ పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ అక్షరాస్యత పెంచే దిశగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించని మహిళలను గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ లో నమోదు చేయాలని ఏపీఎం వారిగా లక్ష్యాలు కేటాయించడం జరిగిందని, రాబోయే సమావేశం నాటికి లక్ష్యాలు చేరుకోని ఏపిఎం లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలం పరిధిలో సమావేశం నిర్వహించుకుని ప్రణాళిక ప్రకారం అడ్మిషన్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లా సమాఖ్య సమావేశాలు రెగ్యులర్ గా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అర్బన్ ప్రాంతాల్లో అనువైన స్థలాలను ఎంపిక చేయాలని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో ఎంపిక చేసిన స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు పనులు ప్రారంభం కావాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యం ప్రకారం నూతన స్వశక్తి మహిళా సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఎస్.హెచ్.జి. లో లేని మహిళలను గుర్తించి నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని, బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. మహిళా సంఘాల రుణాల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, ఎన్.పి.ఏ. రికవరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, డిపిఎం, ఏపిఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామ ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు....
## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

- ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన పదవీ విరమణ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ – 1:**నిర్విరామ ప్రజలకు ప్రభుత్వ పరంగా సేవలు అందించిన ఉద్యోగులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగస్టు నెలలో పదవి విరమణ పొందిన 10 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్య నారాయణ, ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన ముదిగొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, శాంతి నగర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ చాంద్ పాషా, హార్టికల్చర్ శాఖకు చెందిన ఆఫీస్ సబార్డినేట్ వెంకటేశ్వరరావు, గిరిజన శాఖకు చెందిన హెడ్మాస్టర్ కొర్ర శివ, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన డిప్యూటీ డెమో సాంబశివరెడ్డి, లంక సాగర్ పి.హెచ్.సి. సి.హెచ్.ఓ. పూలమ్మ, వైరా పి.హెచ్.సి. ఎంపిహెచ్ఎస్ పి. రాజ్యలక్ష్మి, కూసుమంచి తహసిల్దార్ కార్యాలయ సబార్డినేట్ నరసింహాం, ట్రెజరీ విభాగం నేలకొండపల్లి ఎస్టిఓ అబ్దుల్ హాఫీజ్ లు పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డి.ఎస్.సి.డి.ఓ, జిల్లా అధికారులు చాలా చురుగ్గా పని చేశారని, జిల్లా పాలన సాఫీగా కొనసాగడంలో ఉత్సాహంగా, కీలకంగా పని చేశారని అదనపు కలెక్టర్ కొనియాడారు. పదవి విరమణ తర్వాత కూడా అంతే ఉత్సాహంగా ప్రభుత్వ విద్యా సంస్థలను పరిశీలించి మెరుగ్గా సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా శాఖ ప్రిన్సిపాల్ శ్రీనివాస అనేక మంది విద్యార్థులను జీవితంలో తీర్చిదిద్దారని అన్నారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఇంగ్లీష్ టీచర్ చాలా ప్రభావం చూపించిందని అన్నారు. రాబోయే యువతకు విలువలు ఉండాలంటే ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ చాలా కీలకమని అన్నారు. పదవి విరమణ తర్వాత కూడా సేవలు అందించాలని, విద్యార్థుల జీవితాలను మంచి మార్గం వైపు నడపాలని అదనపు కలెక్టర్ అన్నారు. పదవి విరమణ పొందిన డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ వార్డెన్ గ్రేడ్ 2 గా ప్రభుత్వ రంగంలో కెరియర్ ప్రారంభించానని అన్నారు. కరోనా సమయంలో విధులు నిర్వహణ చాలా సంతృప్తి ఇచ్చిందని, కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావడం, తన పని తాను సిన్సియర్ గా చేశానని అన్నారు. ఎన్నికల విధుల సమయంలో ఎంత ఒత్తిడి ఉన్నా మా శాఖ సిబ్బంది సహకారంతో తనకు కేటాయించిన విధులను కట్టుదిట్టంగా పూర్తి చేశానని అన్నారు. నేలకొండపల్లిలో మంజూరు చేసిన భవనాలు ఎస్సి సంక్షేమ శాఖ తరపున విజయవంతంగా మేయింటెన్ చేస్తున్నామని అన్నారు. పదవి విరమణ పొందిన వివిధ శాఖల ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ మహోత్సవానికి బెండలపాడు రెడీ...!

- ఈ నెల 3న సీఎం రేవంత్ రెడ్డి రాక ఖరారు
- మంత్రి పొంగులేటి సూచనల మేరకు సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , తుంబూరు దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి చంద్రుగొండ :** అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఈ నెల 3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం సభకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా వర్షం పడిన సందర్భంలో ప్రజలు, విచ్చేసే అతిథులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్– 1:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్ధం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ లో చేరికల జోరు





- రాయిగూడెం గ్రామానికి చెందిన మరో 40 బీఆర్ఎస్ కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా
- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

**సికె న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి :** పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలగం రోజురోజుకూ విస్తరిస్తోంది. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వరుసగా జరుగుతున్న చేరికలు కాంగ్రెస్కు కొత్త ఊపునిస్తున్నాయి. మూడు రోజుల క్రితం నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామానికి చెందిన 60 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా, తాజాగా సోమవారం అదే గ్రామానికి చెందిన మరో 40 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి.ఈ చేరికలు స్థానిక నాయకుడు నంబూరి రామారావు ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో జరిగాయి.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వల్ల ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్లో చేరుతున్నారన్నారు. చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవింద రావు, కొర్లకుంట నాగేశ్వరరావు, బోయిన బ్రహ్మం, బైరు లక్ష్మీనారాయణ, సూరేపల్లి ప్రేమ్ కుమార్, సూరేపల్లి ప్రభాకర్, బోయిన సారథి, తీగ రామయ్య, లక్క తిరుపయ్య, నంబూరి నరేందర్, కోసూరి సత్యనారాయణ, కోసూరి రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయకుని నిమజ్జనం కోసం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మార్వో





**సెప్టెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట:**విఘ్నేశ్వర గణపయ్య నిమజ్జనం కోసం చేగుంట ప్రభుత్వ అధికారులు నిమజ్జనం కోసం ఊర చెరువు స్థలాన్ని పరిశీలించారు, ఎమ్మార్వో శ్రీకాంత్, వారు మాట్లాడుతూ, చేగుంట పట్టణంలో, గణపయ్య నిమజ్జనం ప్రారంభం కానున్న సందర్భంగా ఊర చెరువు దగ్గర భక్తులు, జాగ్రత్తగా ఉండాలని వారు తెలిపారు,

ఈ కార్యక్రమంలో మండల్ ఎమ్మార్వో శ్రీకాంత్, ఎంపీడీవో చెన్నారెడ్డి, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నవీన్, ఆర్ ఐ జై భరత్ రెడ్డి, సంతోష్ కుమార్, సర్వేర్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, మండల్ యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది లింగం, రెవెన్యూ సిబ్బంది,

## శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం గాంధీనగర్



**సెప్టెంబర్ 1 ( సీ కే న్యూస్)**మంచిర్యాల్ ఈరోజు గణపతి నవరాత్రులు భాగంగా స్వామివారి సన్నిధిలో భక్తులందరికీ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది దేవాలయాల అర్చకులు ధూపం శ్రావణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భక్తులకు ఆశీర్వచనం తీర్థ ప్రసాదం వితరణ చేయడం జరిగింది

## మహాత్మా గాంధీ బాపులే బాలుర వసతి గృహాన్నిసందర్శించినఅనుముల తుకారాం






**సెప్టెంబర్ (01) సి కే న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి**
నారాయణఖేడ్ పట్టణ శివారులో ఉన్నటువంటి మహాత్మా గాంధీ బాపులే విద్యార్థుల వసతిగృహం తనిఖీ చేసిన అనుముల తుకారాం, వసతి గృహం ప్రిన్సిపాల్ వి,శీను మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఉన్నారు. లేనిపోని అసత్య ఆరోపణలు చేసి వసతిగృహంపేరు పోగొట్టేప్రయత్నం చెయ్యొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఇంతవరకు జరిగిన సంఘటనలకు విద్యార్థులకు తరచూ వర్షం పడడం వల్ల విద్యార్థుల ఉతికిన బట్టలు తొందరగా ఆరకపోవడం వల్ల కొద్దిగా ఇన్ఫెక్షన్ కలిగిన మాట వాస్తవమే కానీ వెంటనే డాక్టర్ని సంప్రదించి మెరుగైన వైద్యం అందించి పిల్లల ఆరోగ్యం బాగోగులు చూసుకున్నాం అని అన్నారు. అంతేకాకుండా ఇంతకుముందు స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి వచ్చి హాస్టల్ను సందర్శించారు డే లైట్లు అమర్పించారు అన్నారు 40 సిల్లింగ్ ఫ్యాన్లు రిపేరుకు ఉన్నందున అతి త్వరలో రిపేర్ చేపిస్తామన్నారు.సబ్ కలెక్టర్ వచ్చి హాస్టల్ విద్యార్థుల బాగోవుల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు మరుగుదొడ్లు మరియు అన్ని రకాల సౌకర్యాలు కరెక్టుగా ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రిన్సిపాల్ వి, శీను. మాట్లాడుతూ ఫ్యాన్లు ట్యూబ్లైట్లు ప్రస్తుతానికి అన్ని బాగానే పనిచేస్తున్నాయి అన్నారు. రిపేరున్న వాటిని అతి త్వరలో చేయిస్తామని తెలిపారు. తాగునీటి విషయానికొస్తే మినరల్ వాటర్ ప్లాంట్ ఎలాంటి ఇబ్బందులు లేవు అన్నారు.

# డబుల్ గృహాలలో పడకేసిన పారిశుద్ధ్యం.

- రక్షణ లేని మంచినీటి పథకం.....!
- సెప్టిక్ ట్యాంకులు నిండి నీళ్లు బైటకి వచ్చి దుర్వసన ఆ నీటిలోనే త్రాగు నీటి పంపులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 1 : భద్రాచలం పట్టణంలోని ఏ ఏం సి కాలనీ వద్ద ఇటీవల ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసరాల లో పారిశుధ్యం పడకేయడంతో ఎక్కడపడితే అక్కడ మురుగునీరు చేరి దోమలు శైర్విహారం చేయడంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఒక పక్క పారిశుధ్య సమస్యలతో అవస్థలు పడుతుంటే మరోపక్క ఇటీవలే ప్రారంభించిన మిషన్ భగీరథ మంచినీ ట్యాంకు రక్షణ లేకుండా భుమట్టానికే ఉండడంతో ట్యాంక్ పైన ఉన్న నీరు ట్యాంకులో చేరడంతో పాటు మందుబాబులకు సిట్టింగ్ అడ్డాగా మారడంతో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభిస్తే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మాత్రం దానికి పూర్తి విభిన్నంగా అపరిశుభ్రత నీళ్లను తాగాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఓ పక్క పూర్తి స్థాయిలో రోడ్లు డ్రైనేజీ లేక చెత్తాచెదారం బురదతో నిండిపోతుంటే మరోపక్క తాగే నీళ్లు కూడా కలుషితం అవుతుండడంతో ఈ ఇళ్లలో ఎలా జీవించాలని లబ్దారులు తమ గోడును వెలబోసుకుంటున్నారు. డబుల్ ఇళ్ల నిర్మాణంలో సరైన యుహాన్ని పాటించని ఫలితంగా ప్రారంభించిన మూడు నెలల్లోనే సెప్టిక్ ట్యాంకులు నిండిపోవడంతో బయటికివచ్చిన మురుగు నీటిలో త్రాగు నీటి పంపులు ఉండటం తో కొత్త సమస్యలు తలెత్తే పరిస్థితి కనపడుతున్నాయి. అనేక రకాల సమస్యల నిలయంగా డబుల్ బెదురూమ్ లు తయారయ్యాయని స్పష్టంగా కనిపిస్తుంది. ఇకనైనా పంచాయతీ అధికారులతో పాటు మిషన్ భగీరథ అధికారులు స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఆవాసాల లో పర్యటించి సమస్యలు పరిష్కరించాల ని లబ్ధిదారులు కోరుతున్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తుం

# ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన. విద్యార్థులతో

- నిలదీయడంతో విధులకు సెలవు




సెప్టెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండలం కరీంనగర్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులతో అసభ్యంగా మాట్లా డడం, తీవ్రంగా దండించడం చేస్తున్న ఓ ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులు నిలదీయడంతో ఇరవై రోజులుగా పాఠశాలకు రావడం లేదు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి..మెదక్ జిల్లా చేగుంట మండలం కరీంనగర్ ప్రాథమిక పాఠశాలలో పూర్ణచందర్
ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. చిన్న విషయాలకే విద్యార్థినీ విద్యార్థులను బూతులు తిడుతూ, పనిష్మెంట్లు ఇస్తున్నారు. 3
పిల్లలను ఒకరిచే మరొకరిని కొట్టిస్తున్నారు. రోజూ ఇదే విధంగా,
ప్రవర్తించడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు విషయం తెలిపారు. ఈఎఫ్
దీంతో ఆగస్టు 11 తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుడిని
నిలదీశారు. వారు మాట్లాడుతుండగానే జారుకున్న ఉపాధ్యాయుడు
ఇప్పటి వరకు పాఠశాలకు హాజరు కాలేదు. ఈ విషయంపై ఎంఈవో నీర జను వివరణ
కోరగా గ్రామస్థులు ఫిర్యాదు మేరకు పాఠశాలను సందక
ర్శించి విద్యార్థులతో మాట్లాడినట్లు తెలిపారు. పూర్ణచందర్ అసభ్యంగా
తిడుతున్నారని, చీటికీ మాటికి కొడుతున్నారని, ఇబ్బందులకు గురిచేస్తున్నా రని విద్యార్థులు చెప్పారన్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాధికారికి
నివేదించినట్లు ఎంఈవో తెలిపారు.ధ

# గణేశుని నిమజ్జన యాత్రలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి.

సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 1



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశుని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు %జ చీ% రెడ్డి ఇట్టి కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనరు.

# సింగరేణి డైరెక్టర్ ఈ,ఎం గా మోకాళ్ల తిరుమలరావు బాధ్యతల స్వీకరణ.

**అభినందనలు తెలిపిన ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 01,సింగరేణి సంస్థలో డైరెక్టర్ ఈ అండ్ ఎం గా నియమితులైన మోకాళ్ల తిరుమలరావు సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో ఈ అండ్ ఎం శాఖ ఎంతో కీలకమైన పాత్ర కలిగి ఉందని, ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పూర్తి పని గంటలు యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్, థర్మల్ ప్రాజెక్టులతోపాటు ఇతర రంగాల్లోకి విస్తరిస్తోందని, ఈ ప్రాజెక్టులను విజయవంతం గా పూర్తి చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు.తనపై నమ్మకం ఉంచి సంస్థలో ఉన్నత స్థానానికి ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి మోకాళ్ల తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ లక్ష్యాలకు కట్టుబడి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల కు తమ శాఖ సమర్థంగా పనిచేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారిగా గిరిజనుల్లోని కోయ తెగ కు చెందిన అధికారికి డైరెక్టర్ బాధ్యతలు అప్పగించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# ముంపు సమస్యకు శాశ్వతంగా పరిష్కరించండి

- నష్టపోయిన పేదలకు పరిహారం, పునరావాసం కల్పించాలి.
- ధ్వంసమైన రోడ్లు, డ్రైన్ల పునర్నిర్మాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిపిఐ ప్రతినిధు బృందం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 01,కొత్తగూడెం కార్పొరేషన్, పరిసర ప్రాంతాల్లో ముంపు కు గురైవుతున్న ప్రాంతాలను గుర్తించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అధికారులను కోరారు. భారీ వర్షాలతో ముంపుకుగురైన ఎస్ సి బి నగర్, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో సోమవారం సిపిఐ ప్రతినిధిబృందం పర్యటించింది. బాధిత ప్రజలను కలుసుకొని జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల సమాచారం ఇచ్చి ప్రభావిత ప్రాంతాలకు రప్పించి పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ భారీవర్షాలతో అంతర్గ రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ స్తంబాలు, కల్వర్టులు దెబ్బతిన్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, వర్షాలు కొనసాగితే మరింత ప్రమాదం పరిస్థితులు నెలకొంటాయని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని, పునర్నిర్మాణపనులు



చేపట్టాలని కోరారు. ఇండ్లు కోల్పోయిన పేదలకు నష్టపరిహారం, ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచివుందని తక్షణమే వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి నిధ్యం అందించాలని కోరారు. సమస్యను స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని దృష్టికి తీసుకెళ్లామని, అత్యవస నిధులు మంజూరు చేయించి ముంపుసమస్యని పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారన్నారు. పాతకొత్తగూడెం–పెనుబల్లి బ్రిడ్జిని సందర్శించి ప్రమాదకర పరిస్థితులను పరిశీలించారు. కూనంనేని కృషితో పెనుబల్లి బ్రిడ్జి నిర్మాణానికి ఇటీవల రూ.6.50కోట్లు సిఆర్ఆర్ మంజూరయ్యాయని, అక్టోబర్లో పనులు ప్రారంభం అవుతాయని, వచ్చే వర్షాకాలం నాటికి పనులు పూర్తయి పెనుబల్లి బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందన్నారు. ప్రతినిధిబృందం సాబీర్ పాషా వెంట నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సందెబోయిన శ్రీనివాస్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం.



సీకే న్యూస్,తిరుమలాయపాలెం. శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

కాకరవాయి బంగ్లా రోడ్ లో ప్రతిష్టించిన వినాయక మండపంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.సుమారు 4వందల మంది భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అబ్రపురి కృష్ణ చారి, పెనుగొండ ఉప్పలయ్య, బూర గోమ్మల సంపత్, పత్తి రాంబాబు, గౌరబోయిన నారాయణ, గౌరబోయిన అంజి, దీకొండ నాగభూషణం, గూడూరు హరీష్,గూడూరు సతీష్,మోర గణేష్,ఏలే నాగరాజు, కుభం గంగ రాజు,మోర శశి,మండలి వినోద్,కుభం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్.



కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 01,ఈ నెల మూడవ తారీఖున చంద్రుగొండ మండలం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు వారు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపట్టడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు.

వి ఎం బంజర నుండి చంద్రుగొండ మీదుగా కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మరియు జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం చేరుకోవాలి.

అదే విధంగా కొత్తగూడెం నుండి వి ఎం బంజర వైపు ప్రయాణించే వాహనదారులు జూలూరుపాడు, ఏన్కూరు, తల్లాడ మరియు కల్లూరు మీదుగా వి ఎం బంజర వైపు ప్రయాణించాలని కోరారు.

ఇట్టి ట్రాఫిక్ డైవర్షన్ మూడవ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వాహనదారుల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు,ఆటంకాలు తలెత్తకుండా, ట్రాఫిక్లో చిక్కుకోకుండా పోలీసు వారు చేపట్టే ట్రాఫిక్ డైవర్షన్ ను గమనించి ప్రజలు సహకరించాలని డిఎస్పీ ఈ సందర్భంగా కోరారు.

# కాలేశ్వరం పై రాజకీయ కుట్ర



**రావులపల్లి రాంప్రసాద్.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 01,
కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని సీబీఐకి అప్పగించడం బీజేపీ, కాంగ్రెస్ రాజకీయ కుట్రలో భాగమేనని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ స్పష్టం చేశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్పగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించడానికి చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నారన్నారు. సీబీఐ విచారణ పేరుతో కేసీఆర్, హరీష్ రావులను ముట్టుకుంటే తెలంగాణ ప్రజలు సహించబోరని, ఇందుకు కాంగ్రెస్, బీజేపీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాంప్రసాద్ హెచ్చరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ తప్పుడు ప్రచారం చేసి తెలంగాణ పేరు ప్రతిష్ఠల్ని మంటగల్పడమే కాక,ఈ అంశాన్ని సీబీఐ విచారణకు సిఫార్సు చేయడాన్ని బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.
కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించే కుట్రలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు.

# కొత్తగూడెం ఏరియాలోని ఎస్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు.

అందజేసిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 01, సోమవారం న కొత్తగూడెం ఏరియాలోని ఎస్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు 01 సెప్టెంబర్ నాటికి అర్హత కలిగిన వారికి కేడర్ స్కీమ్/ టైం బౌండ్ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా మొత్తం 35 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు వారిని జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి/ సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్లు అందజేస్తామని అందులో భాగంగా అర్హత కలిగిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందిస్తున్నమని, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధుల యందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, వారికి కేటాయించిన విధులను రక్షణతో చేసి కంపెనీ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఉత్తర్వులు అందుకునే ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, డివైపిఎం జి. హరీష్ ఇతర విభాగాల అధిపతులు, ఆఫీస్ సిబ్బంది, ఉత్తర్వులు తీసుకొనుటకు వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## సరోజిని వృద్ధాశ్రమంలో ఘనంగా దివ్యాన్ష్ రిషి పుట్టినరోజు వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),సెప్టెంబర్ 01,భద్రాచలంలోని కూనవరం రోడ్డులో ఉన్న సరోజిని వృద్ధాశ్రమంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిరకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు తెల్లం వెంకటేశ్వర్లు-సరిత దంపతుల కుమారుడు దివ్యాన్ష్ రిషి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .తొలుత సరోజినీ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు . అనంతరం అన్నదానం చేసారు ,ఈ సందర్భంగా తెల్లం వెంకటేశ్వర్లు-సరిత లు మాట్లాడుతూ మా కుమారుడు దివ్యాన్ష్ రిషి పుట్టినరోజు వేడుకలు సరోజిని వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు . నా తోటి ప్రభుత్వ ఉపాధ్యాయుడు దారావత్ భాస్కర్ ఆశ దంపతుల కుమారుడు జెస్సిక్ కార్తికేయ పుట్టిన రోజు వేడుకలు సరోజిని వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చూసి ఆకర్షితులై మా కుమారుడి పుట్టినరోజు వేడుక ఇక్కడ జరుపుకోవడం జరిగిందని అన్నారు . తన కుమారుడి పుట్టినరోజు వేడుక ప్రతి సంవత్సరం ఇక్కడే జరుపుకుంటామని అన్నారు ,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు దారావత్ భాస్కర్ లతో పాటు తెల్లం వెంకటేశ్వర్లు-సరిత దంపతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఆది నుంచి కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది.

- అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గొంతు నొక్కారు:
- కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 01, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు సూచనలతో సోమవారం కొత్తగూడెం ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. అనంతరం సీతాలక్ష్మి మాట్లాడారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పేరుతో గత ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ బురదజల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై అసెంబ్లీలో చర్చకు పిలిచి మాజీ మంత్రి హరీష్ రావు సమాధానాలను పదేపదే అడ్డుకున్నారని తెలిపారు. ఘోష్ కమీషన్ నివేదిక వాస్తవాలకు దూరంగా ఉన్నాయని, అది కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా సిద్ధం చేసుకున్న నివేదిక అని మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం కోసం తొలి తెలంగాణ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. తెలంగాణ కరువు ప్రాంతానికి నీరు అందించిన అపర భగీరథుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. అలాంటి అపర భగీరథుడిని అప్రతిష్ట పాలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ శతవిధాల ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ప్రాజెక్టుపై కనీస పరిజ్ఞానం లేని మంత్రులు అడ్డదిడ్డమైన ప్రశ్నలు వేస్తూ.. సభాకాలాన్ని వృధా చేసి సభను తప్పుదోవ పట్టించారని స్పష్టం చేశారు. రూ. 87 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని అనడం వారి అజ్ఞానానికి నిదర్శనమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రసాద్, తొగరు రాజశేఖర్, మునీర్, మాధవి, రామిళ్ళ మధు, పూర్ణచందర్ నాయక్, హనుమంతరావు, పోతురాజు రవి, రాజమౌళి, సాంబశివరావు, బి కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, షారుక్, రిజ్వాన్, యాకూబ్ పాషా, రెహమత్, ఆర్ శ్రీనివాస్, షణ్ముఖ సాయి, కాపు నవనీత్, హాసిఫ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో ఏఎస్పి విక్రాంత్ పూజలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 01, రాజపేట యూత్ ఆధ్వర్యంలో ఏడాది గణేష్ నవరాత్రులు ఘనంగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. ఈ పూజ కార్యక్రమానికి భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ విచ్చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక ఆశీర్వాదం అందించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... యువత భక్తి మార్గంలో నడవడం సంతోషం అన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో లక్ష్యాన్ని పెట్టి ముందుకు వెళ్లాలన్నారు. మంచి మార్గంలో తాను యువతకు ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు.

# సోంపాక సీతకు గిడుగు జాతీయ పురస్కారం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 01,భద్రాచలం పట్టణానికి చెందిన సోంపాక సీతకు గిడుగు జాతీయ పురస్కారం హైదరాబాద్ రవీంద్రభారతిలో గిడుగు జయంతి.. మాతృభాషా వారోత్సవాలు సందర్భంగా ప్రముఖులు టి.డి.జనార్ధన్, శతచిత్రనిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ ,శంకరం వేదిక అధ్యక్షురాలు ధనలక్ష్మి, వి.డి.రాజగోపాల్, జ్యోట్లా అధ్యక్షురాలు, ప్రఖ్యాత గజల్ గాయని మళ్ల జ్యోతిర్మయి , విమల సాహితీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఐ.ఆర్. ఎస్అధికారి జెల్దివిద్యాధర్,తె.వి.వి వైస్ ఛాన్స్ లర్ , రాచకొండ మల్లిఖార్జునరావు, కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు డా.రాధా కుసుమ వీరి సమక్షంలో శ్రీకళారత్న బిక్కి కృష్ణ నేతృత్వంలో. సంస్థ అధ్యక్షురాలు కాంతి కృష్ణ చేతులమీదుగా 'గిడుగు జాతీయ పురస్కారం ప్రదానం చేయబడినది. ఒకే సం.లో రెండు సార్లు కవయిత్రి గజల్ పుస్తకం 'గజల్ కౌస్తుభం'కు జాతీయ పురస్కారాలు లభించటం పట్ల తెలంగాణా సాహితీ భద్రాచలం శాఖ అధ్యక్ష,కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు, సాహిత్యాభిమానులు , పురప్రముఖులంతా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.



# హెచ్‌సీఏ లీగ్స్‌లో భద్రాచలం క్రీడాకారుల అద్భుత ప్రదర్శన!




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 01,హెచ్‌సీఏ హెచ్ సి ఏ హైదరాబాద్ క్రికెట్ లీగ్స్‌లో చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన ముగ్గురు అండర్-14 క్రికెటర్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఈ యువ క్రీడాకారుల ప్రతిభకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ముగ్గురు యువ ప్రతిభావంతులు పట్టణానికి చెందిన ప్రసన్న కుమార్ 75 బంతుల్లో 79 పరుగులు సాధించి జట్టు గెలుపులో అత్యంత కీలక పాత్ర పోషించాడు. అతని బ్యాటింగ్‌తో జట్టు భారీ స్కోర్ సాధించగలిగింది.మరొక క్రీడాకారుడు చంద్ర 8 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 32 పరుగులు మాత్రమే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బతీశాడు. అలాగే, ప్రేమ్ సింగ్ అనే మరో ఆటగాడు 6 ఓవర్లు వేసి 18 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి జట్టు విజయాన్ని సులభతరం చేశాడు.ఈ ముగ్గురు క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల శరణ్ తేజను పలువురు అభినందించారు. ఈ యువ ప్రతిభావంతులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రధాన కూడలిలో ప్రయాణం ప్రమాదకరం



- వర్షా ప్రభావంతో ట్రాన్స్ఫార్మర్ తాకితే పెను ప్రమాదమే తెలిసిన తప్పనిసరి ప్రయాణం
- ప్రయాణికుల ఇబ్బంది గమనించి బస్ సెల్టర్ ల నిర్మాణం చేయాలని డిమాండ్ : టీడీపీ నేత వాసిరెడ్డి భాస్కరరావు...

సీ కే న్యూస్ న్యూస్ ఇండియా ప్రతినిధి:ఖమ్మం: తెలుగుదేశంపార్టీ టిఎన్ టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు నగరానికి వచ్చి పోయే ప్రయాణికులను ఇబ్బందులను ఉద్దేశించే మాట్లాడుతూ నగర ప్రధాన కూడలి ఇల్లందు క్రాస్ రోడ్డు, ఐటీ హబ్ (బస్ స్టాప్) ఇక్కడికి రోజుకు వేలల్లో ప్రయాణికులు వస్తూ పోతుంటారు, ఖమ్మం నుండి వైరా, కొత్తగూడెం, భద్రాచలం, సత్తుపల్లి పట్టణాలకు వెళ్లు ప్రయాణికుల నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ఇది, కొత్త బస్టాండ్ మరియు పాత బస్టాండ్ నుండి వచ్చే బస్సులకు ప్రధాన కూడలి కాబట్టి బస్టాండ్ ల వద్ద కన్నా ఇక్కడే వేచి చూస్తుంటారు. డ్రైనేజీ పనుల కారణంగా బస్ స్టాప్ షెడ్ లను క్రాస్ రోడ్డు నుంచి కోర్టు వరకు తొలగించారు కానీ డ్రైనేజీ కాలువల నిర్మాణ జాప్యంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు,

డ్రైనేజీ కాలువల పనుల కోసం దాదాపు మూడు నెలలు కావస్తున్న పూర్తికాపవడం ఏంటని దుయ్యబట్టారు, బస్ స్టాప్ సేడ్ ల నిర్మాణం చేపట్టక పోవడంతో ఎండకి వానకి నిలువ నీడ లేకుండా నానా పాట్లు పడుతున్నారని అన్నారు, వర్షం వస్తే దగ్గరలో తల దాచుకోవడానికి ఎటువంటి షాపులు కూడా లేవని అధికారులు ఆలోచింపజేయాలని అన్నారు,

అంతే కాక ట్రాన్స్ఫార్మర్ ఉండటంతో దాని ప్రక్కనే నిలబడి ఎదురు చూస్తూ జల్లు పడితే భయం భయంగా నిలిచొవలిసి వస్తుందని అన్నారు.

ఇన్ని రకాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ పనులు నత్త నడకన సాగుతుండడం బాధాకరమని తక్షణమే మంత్రులు చొరవ తీసుకోవాలని కోరారు, ఇప్పటికైన సంబంధిత అధికారులు త్వరీతగా పనులను చక్కబెట్టి బస్సు సెల్టార్ లను నిర్మించి ప్రజల ఇక్కట్లను తీర్చాలని తెలుగుదేశంపార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## ఎమ్మిగనూరు లో మెడకు ఉరితాళ్ళతో ..

- ఉల్లి రైతుల వినూత్న నిరసన...
- 1200 ల రూపాయలు ఇచ్చి ఉల్లిని ..
- కొనుగోలు చేయమని చెప్పిన..
- సీఎం కు,వ్యవసాయ మంత్రికి..
- రైతులపై కనీస పరిజ్ఞానం లేదు..
- రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య.

సీ కే న్యూస్ ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 01,ఎమ్మిగనూరు పట్టణంలో రైతులు పండించిన ఉల్లి పంట క్వింటాలుకు 3000 రూపాయలు కల్పించి, ఉల్లి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఉల్లి రైతులతో కలసి వినూత్నంగా పట్టణంలోని స్థానిక సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ గా వెళ్ళి ఉరి తాళ్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య మాట్లాడుతూ రైతులు పండించిన ఉల్లి పంటకు కనీస మద్దతు ధర మూడువేల రూపాయలు ఉంటే తప్ప వారు, వారి కుటుంబాలు అప్పులు కారని, లేదంటే రైతులు ఆత్మహత్యలే శరణ్యమని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1200 ల రూపాయలు ఇచ్చి ఉల్లిని కొనుగోలు చేయమని చెబుతున్నారని,కనీసం రైతులు ఒక ఎకరాకు ఎంత పెట్టుబడి పెడుతున్నారు, ఎంత దిగుబడి వస్తుంది,ఏ విధంగా గిట్టుబాటు అవుతుందనేది కనీసం పరిజ్ఞానం చంద్రబాబు కు కానీ, వ్యవసాయ శాఖా మంత్రి అచ్చంనాయుడు కూడా లేదని,

విమర్శించారు.అసలు రైతులకు సంభందించిన పరిజ్ఞానమే లేదన్నారు. ఈరోజు రైతుల కోర్కెలు దినోత్సవం అని, దేశంలో ఎవ్వరూ కూడా ఆత్మహత్యలు చేసుకోవడం లేదని, ఒక్క రైతు మాత్రమే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ లెక్కలు ప్రకారం గత పది సంవత్సరా లలో మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెబుతున్నాయని తెలిపారు.వారి పండించిన పంటకు గిట్టుబాటు ధర కాక,రైతులు తెచ్చుకున్న అప్పులు మీద వడ్డీ కూడా కట్టలేని స్థితిలో ఉండి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగం ను నిర్వీర్యం చేస్తున్నారని,ఆర్థిక మండలిపేరు తో, అభివృద్ధి పేరు తో రైతులకు భూములు కూడా లేకుండా చేస్తున్నారని,తక్షణమే రైతు సంఘాల ప్రతినిధులతో కమిటీ వేసి ఉల్లి రైతులకు తక్షణమే మూడువేల రూపాయలు కనీస మద్దతు ధర ఇవ్వాలని చెప్పి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కెసి జబ్బార్, మాలిక్,శాంతప్ప,రాజీవ్, దాదావలి, బజారి, మద్దిలేటి,శ్రీరాములు, గిడ్డయ్య, కారన్న, ఇస్మాయిల్,తిమ్మా గురుడు, ఆంజనేయ,షరీఫ్, విజయేంద్ర, హనుమంతు రాజు,నాగేంద్ర,ఇస్మాయిల్, కాజా,మల్లికార్జున గౌడ్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు

## గౌరెల్లిలో చైన్ స్నాచింగ్..

ఎల్బీనగర్, సీ కే న్యూస్ ప్రతినిధి,నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ అయిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌరెల్లి గ్రామానికి చెందిన వీరమ్మ (65) సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గ్రామంలోని మీ సేవ సెంటర్ కి ఆధార్ అప్డేట్ కోసం వెళ్లి వస్తుండగా బొడ్రాయి దాటిన తర్వాత ఆమె వెనకాల పల్సర్ బైక్ పై వచ్చి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలో నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడు లాక్కొని వెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

## ధన్నూర లో గణపతి హెూమం



(టేక్మాల్ సీ కే న్యూస్ ప్రతినిధి,ప్రతి సంవత్సరం వినాయక చతుర్థిని పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, దేవుడి పట్ల భక్తి, దైవ చింతన, ఆధ్యాత్మికత కలిగి ఉండడం గొప్ప విషయమని టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,స్థానిక ప్రధాన అర్చకులు అంజయ్య స్వామి అన్నారు. టేక్మాల్ మండల పరిధిలోని దన్నారం గ్రామంలో ఏర్పాటు శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశుడి వద్ద సోమవారం నాడు ఉదయం గణపతి హెూమం మరియు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన నాయికోటి బస్వరాజు రజిత దంపతులు, లాడే శ్రీనివాసు శ్రావణి దంపతులు ఈ యొక్క హెూమంలో పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు అంజయ్య స్వామి గారి చేత గారి చేత ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి సిద్దు యూత్ కాంగ్రెస్ నాయకులు గౌతమ్, లక్ష్మణ్, మహేష్ రెడ్డి, సుబ్బారావు సంగమేశ్వర్, శ్రీకాంత్, ప్రవీణ్, వెంకట్, నారాయణ గౌడ్, స్థానిక శ్రీరామ యూత్ సభ్యులు అంతయ్య, శ్రీశైలం, రాములు, అశోక్, దత్తు, రమేష్, వెంకట్, మహేష్, నవీన్, శ్రీరాములు, ఆంజనేయులు, శివ, మల్లేశం గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# షుగర్ మందు వారానికోసారి

కొన్నేళ్లుగా మధుమేహ చికిత్సల్లో అనూహ్య మార్పులు వస్తున్నాయి. ఇన్సులిన్ ఒక్కటే కాకుండా, గ్లూకగాన్ లైక్ పెప్టైడ్-1 (జీఎల్‌పీ-1) అనే కొత్తరకం ఇంజెక్షన్ మందులు ఆపద్బాంధవుడిలా ఉపయోగ పడుతున్నాయి. వీటిని వారానికి ఒకసారి తీసుకుంటే చాలు. మందు మోతాదులనూ నెలకు ఒకసారే మార్చుకోవచ్చు. ఇవి గ్లూకోజును మాత్రమే కాదు.. మధుమేహంతో ముడిపడిన దుష్ప్రభావాలనూ తగ్గిస్తుండటం గమనార్హం. బరువును తగ్గించటమూ అదనపు ప్రయోజనం. దీంతో కొందరు ఊబకాయం తగ్గటానికీ వాడుతున్నారు. అయితే వీటితో కొన్ని దుష్ప్రభావాలు లేకపోలేదు. కాబట్టి ఆచితూచి వాడటం, తగు జాగ్రత్తలు తీసుకోవటం తప్పనిసరి.
జీఎల్‌పీ మందులు ఇన్సులిన్ విడుదలను ఇనుమడింప జేయటం, గ్లూకగాన్ ఉత్పత్తి నియంత్రించటం, ఆకలి తగ్గించటం, పేగుల్లోంచి ఆహారాన్ని నెమ్మదిగా ఖాళీ చేయటం ద్వారా గ్లూకోజు అదుపులో ఉండేలా చూస్తాయి. ఇంతకుముందు మనదగ్గర ద్యులాగ్లుటైడ్ ఒక్కటే ఉండేది. ఇటీవల సెమాగ్లుటైడ్, టిరిజెపటైడ్ సైతం వచ్చాయి. ఇవి వెంటనే వాడకంలోకి రావటం విశేషం. మరో రెండు మూడేళ్లలో కాగ్రిలినిటైడ్, రెటాట్రుడైడ్ వంటివీ వచ్చే అవకాశముంది. జీఎల్‌పీ ఇంజెక్షన్లతో మంచి ఫలితాలు కనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే ప్రపంచదేశాల ఆరోగ్య మార్గనిర్దేశాలలో ఇవీ భాగమయ్యాయి. మధుమేహం బయటపడినప్పటి నుంచే వీటిని ఆరంభించాలని భావిస్తున్నారు కూడా.

**ఒక్క గ్లూకోజే కాదు**

మధుమేహ చికిత్స ప్రధాన ఉద్దేశం దీర్ఘకాల వాపుప్రక్రియ (క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్)తో తలెత్తే ముప్పు కారకాలను తగ్గించటం. రక్తంలో గ్లూకోజు ఒక్కటే కాదు.. దీని కన్నా శరీర బరువు, రక్తపోటు, రక్తంలో కొవ్వు పదార్థాలు (కొలెస్ట్రాల్, ఎల్‌డీఎల్, ట్రైగ్లిజరైడ్లు, లైపో ప్రోటీన్ ఎ) మన ఆరోగ్యాన్ని ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. యూరిక్ ఆమ్లం, హోమోసిస్టిన్, వాపు ప్రక్రియను ప్రేరేపించే సైటోకైన్స్ (కొవ్వు కణాలు, తెల్ల రక్త కణాలను తయారుచేసేవి) కూడా తక్కువవేమీ కావు. ఇలా మనకు తెలిసిన, తెలియని ఎన్నో ముప్పు కారకాలను జీఎల్‌పీ మందులు తగ్గిస్తుండటం గమనార్హం. మరో ముఖ్య ఉపయోగం- రక్తంలో గ్లూకోజు మామూలుగా ఉన్నా.. ఆ మాటకొస్తే అసలు మధుమేహమే లేకపోయినా కూడా వీటిని వాడుకునే వీలుండటం. ఎందుకంటే ఇవి గ్లూకోజును ఉండాల్సిన పరిమాణం కన్నా తగ్గించవు. అంటే కొన్ని మధుమేహ మందులతో తలెత్తే హైపోగ్లైసీమియా (గ్లూకోజు మరీ తక్కువకు పడిపోవటం) వీటితో రాదన్నమాట. అందువల్ల మధుమేహం లేనివారిలోనూ దీర్ఘకాల వాపు ప్రక్రియతో కలుగుతున్న ఆరోగ్య సమస్యల నివారణ, చికిత్సలకూ ఈ మందులను వాడుకోవచ్చు.

**మధుమేహ సమస్యలు తగ్గుముఖం**

మధుమేహ చికిత్స పద్ధతుల్లో రక్తనాళాలు, నాడీ సమస్యలను అరికట్టటానికి చాలా ప్రాధాన్యమిస్తారు. గుండెపోటు, గుండె వైఫల్యం, పక్షవాతం, కిడ్నీ జబ్బు, పాదాల వేళ్లు కుళ్లిపోవటం (గ్యాంగ్రీన్), అరికాళ్ళలో మంట, పాదాల్లో తిమ్మిర్లు, కాళ్ల నొప్పులు (న్యూరోపతీ) నివారించటానికీ జీఎల్‌పీ మందులు తోడ్పడుతున్నాయనీ పరిశోధనల్లో నిరూపితమైంది. మధుమేహం ఉన్నా, లేకపోయినా కాలేయంలో కొవ్వు పేరుకోవటం (ఫ్యాటీ లివర్), కాలేయ క్యాన్సర్ ముప్పు, నిద్రలో కాసేపు ఊపిరి ఆగటం (స్లీప్ అప్నియా), నడి వయసులోనే మతిమరుపు (షార్ట్ మెమరీ లాస్, అల్జీమర్స్ మొదటి దశ), యుక్తవయసు మహిళలల్లో అండాశయాల్లో నీటి తిత్తులు (పీసీఓడీ) వంటి సమస్యలకూ వీటితో మంచి ఫలితం కనిపిస్తున్నట్టు తేలటం గమనార్హం.

**దుష్ప్రభావాలతో జాగ్రత్త**

జీఎల్‌పీ మందులతో ప్రయోజనాలే కాదు, కొన్ని దుష్ప్రభావాలూ ఉంటున్నాయి. వీటితో కొందరికి ఛాతీలో, కడుపులో మంట, తేన్పులు, వికారం, అప్పుడప్పుడూ వాంతులు, కడుపు నొప్పి, పొట్ట ఉబ్బరం, అజీర్ణం, విరేచాలు అవటం లేదా మల బద్ధకం లాంటి ఇబ్బందులు పొడసూపొచ్చు. అలాగని అంతగా భయపడాల్సిన పనిలేదు. డాక్టర్ల సలహాతో తగు మందులు వాడుతూ, ఆహారంలో కొన్ని మార్పులు చేసుకుంటే తొలి రెండు, మూడు నెలల్లోనే వీటిని తగ్గించుకోవచ్చు. జీఎల్‌పీ మందుల మోతాదులను తెలుసుకొని, ఆయా వ్యక్తులకు అనుగుణంగా సవరించుకోవటమూ మేలు చేస్తుంది. సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్ అయితే 0.25 మి.గ్రా. నుంచి 2.4 మి.గ్రా. వరకు.. టిరిజెపటైడ్‌ను 2.5 మి.గ్రా. నుంచి 15 మి.గ్రా. వరకూ ఇవ్వచ్చు. వీటిని ముందు కొద్ది మోతాదులో ఆరంభించి, ప్రతి నెలా కొద్దికొద్దిగా పెంచుతూ మందు మోతాదులను నిర్ణయించాల్సి ఉంటుంది. సరిపడిన మోతాదుల్లో నెలల తరబడి ఇంజెక్షన్లు వాడుకున్నా పెద్దగా ఆరోగ్య సమస్యలేమీ ఉండవనే చెప్పుకోవచ్చు.

**ఇవి మనలోనే ఎక్కువ**

జీఎల్‌పీ మందుల ప్రతికూల ప్రభావాలు ప్రత్యేకించి మన భారతీయుల్లోనే కనిపిస్తుండటం గమనార్హం. జీర్ణాశయం, చిన్నపేగు, పెద్దపేగుల్లో ఇవి మరింత ఎక్కువగా తలెత్తుతున్నాయి. దీనికి చాలావరకూ మన ఆహార అలవాట్లే కారణం. ఉప్పు, కారం, పులుపు, వేపుళ్లు (నూనెలో ముంచి వేయించేవి, ఒకసారి వండిన తర్వాత మళ్లీ మళ్లీ వేడి చేసి తినేవి), మసాలాలను మనమే ఎక్కువగా వాడుతుంటాం. మన వంట దినుసులతో, మన పద్ధతుల్లో వండిన ఇలాంటి ఆహారాన్ని జీఎల్‌పీ మందులు వెంటనే జీర్ణం కాకుండా అడ్డుకుంటాయి. జీర్ణాశయంలో, పేగుల్లో గంటల తరబడి నిల్వ ఉండేలా చేస్తాయి. వీటితో పెద్దగా ఇబ్బందేమీ ఉండదు గానీ ఇంజెక్షన్ తీసుకున్న రోజు, మర్నాడు కొంత చికాకు.. ఇంటా బయటా పనులు చేసుకోవటంలో కొన్ని సమస్యలు తలెత్తొచ్చు. ఇవి వారంలో అన్ని రోజులు ఉండకపోవచ్చు కూడా. కారం, వేపుళ్లు, మసాలాలతో పాటు ఉప్పు, పులుపూ తగ్గించుకుంటే వీటిని చాలావరకూ నివారించు కోవచ్చు.

**జీర్ణక్రియ వ్యత్యాసాలతోనూ..**

అందరిలోనూ.. ముఖ్యంగా మన భారతీయుల్లో ఆహారం ఒకేలా జీర్ణమవదు. ఎవరికివారే ప్రత్యేకం. మధ్యవయసువారిలో, వృద్ధుల్లో వ్యత్యాసాలు మరీ ఎక్కువ. దీనికి చిన్నప్పటి ఆహార అలవాట్లు, మనకు అందుబాటులో ఉండే, లేని ఆహారాలు ఒక కారణమైతే.. మిగతా దేశాల్లో లేనంత జన్యు వైవిధ్యం మరో కారణం. జీఎల్‌పీ మందులు తీసుకునేవారిలో ఇదే ప్రాధాన్యత సంతరించుకుంటోంది. అందుకే వీటి మోతాదు సురక్షిత (సేఫ్టీ), తట్టుకునే సామర్థ్యం (టోలరేబిలిటీ), దుష్ప్రభావాల (యాడ్‌వర్స్ ఈవెంట్స్) మీద భారతీయులపై ప్రత్యేకంగా ప్రయోగ పరీక్షలు నిర్వహించి శాస్త్రవేత్తలు పూర్తి సమాచారాన్ని సేకరించారు. ఏయే పదార్థాలు ఎవరికీ సరిపోతున్నాయో, అదే ఆహారం ఎవరికి సమస్యలను సృష్టిస్తుందో అనేది ఎవరికివారే తెలుసుకోవటానికి కొన్ని మార్గదర్శకాలు, సూచనలూ చేశారు.

**ఇవీ జాగ్రత్తలు**

కడుపులో మంట, తేన్పులు, తిన్న ఆహారం గొంతులోకి ఎగదన్నుకు రావటం, వికారం, వాంతులతో ఇబ్బంది పడేవారు- ఒకేసారి ఎక్కువగా తినకుండా, రెండు మూడు సార్లు కొద్దికొద్దిగా తినాలి. తొందర పడకుండా నెమ్మదిగా నమిలి తినాలి. ఎక్కువ నూనె వాడొద్దు. వేపుళ్లు, చట్నీలు, పచ్చళ్ల వంటివి మానెయ్యాలి. సిగరెట్లు, మద్యం, శీతల పానీయాలు (కార్బొనేటేడ్) పూర్తిగా మానెయ్యటమే మంచిది. మంట, తేన్పులు తగ్గటానికి డాక్టర్ల సలహాతో హెచ్ 2 బ్లాకర్ లేదా ప్రోటాన్ పంప్ ఇన్‌హిబిటార్ రకం మందులు వాడుకోవచ్చు. మరీ ఎక్కువగా వికారం లేదా వాంతులు ఉంటే ఆండస్నెట్రాన్ వంటి స్వల్పకాలిక యాంటీఎమెటిక్స్ వేసుకోవచ్చు.

జీర్ణాశయం, పేగుల కదలికలు మందగించటం వల్ల మలబద్ధకం గలవారు- ఆహారంలో తగినంత పీచు పదార్థం ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఎక్కువగా తాగాలి. సిలియం, డోకుసేట్ సోడియం, పాలిథిలిన్ గ్లైకాల్ వంటి మందులు వాడితే మలవిసర్జన సాఫీగా జరుగుతుంది. అయితే అప్పుడప్పుడూ ఎక్కువసార్లు మలవిసర్జనకూ వెళ్లాల్సి రావచ్చు. నీళ్ల విరేచనాలయ్యే అవకాశం తక్కువే గానీ రోజుకు మూడు నాలుగు సార్లు మలవిసర్జన అవుతుంటే లోపరమైడ్ వాడుకోవచ్చు. డాక్టర్ల సలహా తీసుకొని వీటిని ముందుగానే ఇంట్లో ఉంచుకోవటం మంచిది.

**కొన్ని ఆరోగ్య సమస్యలు**

అరుదే అయినా జీఎల్‌పీ మందులతో కొన్ని తీవ్ర సమస్యలు తలెత్తొచ్చు. దీర్ఘకాలంగా అజీర్ణం, మలబద్ధకం మూలంగా పేగుల్లో అడ్డంకి తలెత్తొచ్చు. దీంతో కడుపు నొప్పి, ఉబ్బరం వేధించొచ్చు. ఆహారం ఎక్కువసేపు పేగుల్లోనే ఉండిపోవటం వల్ల అది కుళ్లిపోయి బ్యాక్టీరియా వంటి సూక్ష్మక్రిముల సంఖ్య పెరగొచ్చు. ఫలితంగా పొట్టలో చెడు వాసనతో కూడిన వాయువులు చేరి, పోషకాహార లోపానికి దారితీయొచ్చు.
థైరాయిడ్ గ్రంథిలో కణితులు, క్లోమం వాపు, పిత్తాశయంలో రాళ్లు, కిడ్నీ రాళ్లు, చూపు దెబ్బతినటం తలెత్తొచ్చు.
మత్తుమందులు వాడి పెద్ద శస్త్రచికిత్సలు చేసే సమయంలో జీర్ణంకాని ఆహారం పొట్టలోంచి నోటిలోకి వచ్చి, ఊపిరితిత్తుల్లోకి వెళ్లొచ్చు (రిగర్జిటేషన్). ఇది ప్రాణాపాయం కలిగించొచ్చు.
డాక్టర్ సలహా మేరకు ఆరు నెలలకోసారి రక్త, స్కాన్, కంటి పరీక్షలు చేయించుకుంటే ప్రమాదకర సమస్యల్ని ముందే గుర్తించి చికిత్స చేయటానికి అవకాశముంటుంది.

**పీచు అవసరమే గానీ..**

ఒకింత విరుద్ధంగా అనిపించినా జీఎల్‌పీ మందులతో జీర్ణ సమస్యలు గలవారు ఆహారపరంగా ప్రత్యేకించి మరికొన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి. పీచు పదార్థం ఎక్కువగా తీసుకుంటే కొందరికి జీర్ణక్రియ నెమ్మదించి చాలారకాల చెడు వాయువులు (గ్యాస్) పొట్టలో విడుదలవ్వచ్చు. తినే సమయంలో నీళ్లు తాగితే గాలి ఎక్కువగా కడుపులోకి చేరి పొట్ట ఉబ్బొచ్చు. తేలికగా జీర్ణంకాని గింజలు, క్యాబేజీ, గోబీ, బ్రోకలీ వంటివి.. పచ్చి కాయగూరలు, సలాడ్‌లు, కఠిన పిండి పదార్థాలతో కూడిన తృణధాన్యాలూ అజీర్ణ సమస్యకు దారితీయొచ్చు. పాలలోని లాక్టోజ్ పడనివారికి జీర్ణ సమస్యలు మరింత ఎక్కువ కావొచ్చు. కాబట్టి ఇలాంటి వాటిపై జాగ్రత్త అవసరం.



# పొద్దుపోయాక కూడా చిరుతిండ్లు... ఆరోగ్యానికి మంచిదేనా?

- రాత్రి 9 గంటల తర్వాత స్నాక్స్ తినడం ఆరోగ్యానికి హానికరం
- ఆరోగ్యకరమైనవి అయినా ప్రమాదమేనని నిపుణుల హెచ్చరిక
- పొట్ట చుట్టూ కొవ్వు, కొలెస్ట్రాల్ పెరిగే తీవ్ర ప్రమాదం
- శరీరంలోని బయోలాజికల్ క్లాక్ దెబ్బతినడమే అసలు కారణం
- తాజా అధ్యయనంలో వెల్లడి
- రాత్రి 8 గంటలలోపే తినడం మంచిదని నిపుణుల సలహా



రాత్రిపూట ఆలస్యంగా చిరుతిళ్లు తినే అలవాటు ఉందా? మీరు తినేవి ఆరోగ్యకరమైన స్నాక్స్ అయినప్పటికీ, అది మీ శరీరానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తుందని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి 9 గంటల తర్వాత ఆహారం తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తప్పవని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. లండన్‌లోని కింగ్స్ కాలేజ్‌లో న్యూట్రిషనల్ సైన్సెస్ ప్రొఫెసర్‌గా, ప్రముఖ ఆరోగ్య సంస్థ 'జో' (%గ్జాజు%)లో చీఫ్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న సారా బెర్రీ ఈ విషయంపై కీలక వివరాలు వెల్లడించారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడుతూ, "దాదాపు 30 శాతం మంది రాత్రి 9 గంటల తర్వాత స్నాక్స్ తింటున్నారు. ఇది వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని మా అధ్యయనాల్లో తేలింది" అని వివరించారు. రాత్రిపూట ఆలస్యంగా తినడం వల్ల శరీరంలో జీవక్రియల వేగం మందగిస్తుంది. ఫలితంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం, శరీరంలో వాపు (ఇన్‌ఫ్లమేషన్), రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయని సారా బెర్రీ తెలిపారు. ఇవి దీర్ఘకాలంలో గుండె జబ్బులకు దారితీసే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ఆహారం తీసుకునే సమయం మన ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే అంశాన్ని 'క్రోనో న్యూట్రిషన్' అంటారని సారా బెర్రీ పేర్కొన్నారు. "మన శరీరంలోని ప్రతి కణంలో ఓ అంతర్గత గడియారం (బయోలాజికల్ క్లాక్) ఉంటుంది. ఈ గడియారాలు పగలు, రాత్రి చక్రంతో అనుసంధానమై పనిచేస్తాయి. మనం సరైన సమయంలో ఆహారం తీసుకోనప్పుడు ఈ జీవ గడియారం లయ దెబ్బతింటుంది. దీనివల్ల ఆహారం జీర్ణమయ్యే తీరు, జీవక్రియల ప్రక్రియ మారిపోయి అనారోగ్య సమస్యలు మొదలవుతాయి" అని ఆమె శాస్త్రీయ కారణాన్ని వివరించారు. అందువల్ల, గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి సమస్యల బారిన పడకుండా ఉండాలంటే రాత్రి 9 గంటల తర్వాత ఎలాంటి స్నాక్స్ తీసుకోకపోవడమే ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. వీలైతే, రాత్రి 8 గంటల లోపే చిరుతిళ్లు తినే అలవాటును ముగించడం ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని వారు సలహా ఇస్తున్నారు.



- గాలిలోని కొన్ని రకాల లోహాలతో ఆస్తమా తీవ్రతరం
- నికెల్, వనాడియం, సల్ఫేట్ కణాలతో ఆసుపత్రులకు బాధితులు
- కాలుష్య మిశ్రమం పెరిగితే పిల్లల్లో 10.6 శాతం ఆస్తమా కేసులు అధికం
- ఇంధన చమురు, బొగ్గు మండించడం వల్లే ఈ కాలుష్యం

# ఆస్తమా పెరగడానికి కారణాలివే... హార్వర్డ్ అధ్యయనంలో కీలక విషయాలు

వాయు కాలుష్యం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుం దని తెలిసినా, గాలిలోని కొన్ని ప్రత్యేక కణాలు ఆస్తమాను మరింత తీవ్రతరం చేసి, ఆసుపత్రి పాలు చేస్తున్నాయని ఒక కొత్త అధ్యయనం తేల్చిచెప్పింది. ముఖ్యంగా సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5లో ఉండే నికెల్, వనాడియం వంటి లోహాలు, సల్ఫేట్ కణాల వల్ల ఆస్తమా బాధితుల సంఖ్య పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయన వివరాలు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ రెస్పిరేటరీ అండ్ క్రిటికల్ కేర్ మెడిసిన్'లో ప్రచురితమయ్యాయి. ఈ పరిశోధన ప్రకారం, గాలిలో ప్రమాదకర కాలుష్య కారకాల మిశ్రమం ప్రతి పది శాతం పెరిగినప్పుడు, ఆస్తమా కారణంగా ఆసుపత్రులలో చేరే పిల్లల సంఖ్య 10.6 శాతం పెరిగింది. అలాగే 19 నుంచి 64 ఏళ్ల వయసున్న పెద్దలలో ఈ పెరుగుదల 8 శాతంగా నమోదైంది. నికెల్, వనాడియం, సల్ఫేట్, నైట్రేట్, బ్రోమిన్, అమ్మోనియం వంటివి ఈ దుష్ప్రభావానికి ప్రధాన కారణాలని అధ్యయనం స్పష్టం చేసింది. ఈ విషయంపై హార్వర్డ్ టి. హెచ్. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్, అధ్యయన రచయిత జోయెల్ స్క్వార్జ్ మాట్లాడుతూ, "ఆస్తమా కేసులను తగ్గించాలంటే, ఈ కాలుష్య కారకాల మూలాలను నియంత్రించాలి. ఇంధన నూనెలు, భవనాల్లో వాడే హెవీ ఆయిల్స్ మండించడం వల్ల నికెల్, వనాడియం గాలిలో కలుస్తాయి. బొగ్గును మండించడం ద్వారా సల్ఫేట్లు విడుదలవుతాయి. బొగ్గు ఆధారిత ప్లాంట్లలో స్క్రబ్బర్లు వాడటం లేదా ప్రత్యామ్నాయ ఇంధనాలను ఉపయోగి ంచడం ద్వారా వీటిని అరికట్టవ చ్చు" అని వివరించారు .గతంలో జరిగిన చాలా అధ్యయనాలు కేవలం పీఎం 2.5 కాలుష్యం మొత్తాన్ని లేదా విడివిడి కణాలను మాత్రమే పరిశీలించాయి. కానీ ఈ కొత్త అధ్యయనంలో మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగించి 4,69,005 ఆస్తమా కేసులను విశ్లేషించారు. వాతావరణ ఉష్ణోగ్రత, సామాజిక-ఆర్థిక పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, పీఎం 2.5లోని ఏయే కణాలు ఆస్తమాపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయో ప్రత్యేకంగా గుర్తించారు. తక్కువ సమయంలో ఈ కణాలు ఎలాంటి ప్రభావం చూపుతాయనే దానిపై మరింత లోతైన అధ్యయనం అవసరమని పరిశోధకులు అభిప్రాయపడ్డారు.



## అక్షర గౌడ ఫ్యాషన్ సీక్రెట్స్

# #King100.. టెన్షన్ తీరింది



అక్కినేని నాగార్జున వందో సినిమా కోసం అభిమానులు ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నారు. ఇదిగో అదిగో అంటున్నారు కానీ.. ఎంతకీ ఆ సినిమా మొదలు కావట్లేదు. మోహన్ రాజా సహా వేర్వేరు దర్శకుల పేర్లు తెరపైకి వచ్చాయి. పక్కకు వెళ్లిపోయాయి. చివరికి తమిళ దర్శకుడే అయిన రా.కార్తీక్ అనే యంగ్ టెక్నీషియన్‌తో నాగ్ జట్టు కట్టబోతున్నట్లు కొన్ని నెలల ముందే వార్తలు వచ్చాయి. కానీ ఇతనైనా ఖాయమేనా అని నాగ్ ఫ్యాన్స్ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ నాగ్.. కార్తీక్‌తో ట్రావెల్ చేస్తున్న మాట వాస్తవమే అని తర్వాత క్లారిటీ వచ్చింది.

ఐతే కార్తీక్ తొలి సినిమా 'ఆకాశం' క్లాస్‌గా ఉంటుంది. అలాంటి సినిమా తీసిన దర్శకుడు నాగ్ వందో సినిమాను డైరెక్ట్ చేయడం ఏంటి అనుకున్నారు అభిమానులు. వందో సినిమా అంటే మాస్, యాక్షన్‌తో భారీగా ఉండాలన్నది వారి ఆశ. ఇదిలా ఉంటే.. తమిళ హిట్ మూవీ 'అయోత్తి'ని నాగ్‌తో కార్తీక్ రీమేక్ చేస్తున్నాడనే వార్తలు వారిలో మరింత గుబులు పుట్టించాయి. 'అయోత్తి' మంచి సినిమానే అయినా అందులో హీరోయిజం ఏమీ ఉండదు. మరీ సింపుల్ స్టోరీ. నాగ్ వందో సినిమాగా చేయాల్సిన కథ ఇది ఎంతమాత్రం కాదు. ఐతే నాగార్జున తాజాగా జగపతి బాబు నిర్వహిస్తున్న టీవీ షోలో పాల్గొని తన వందో సినిమా మీద క్లారిటీ ఇచ్చేశాడు. అభిమానుల టెన్షన్ తీర్చేశాడు. కార్తీక్‌తో తాను చేయబోయేది రీమేక్ కాదు, ఒరిజినల్ స్టోరీనే అని ఆయన సంకేతాలు ఇచ్చారు. అది గ్రాండియర్ ఉన్న సినిమా అని, భారీ యాక్షన్ ఉంటుందని.. దాంతో పాటే ఫ్యామిలీ డ్రామా, ఎమోషన్లూ ఉంటాయని స్పష్టం చేశాడు. దీంతో కార్తీక్ తన తొలి సినిమా తరహా కథతో నాగ్ దగ్గరికి రాలేదని.. అది రీమేక్ కూడా కాదని.. మైల్ స్టోన్ మూవీ స్థాయికి తగ్గట్లే భారీగానే ఏదో చేయబోతున్నారని అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఆగస్టు 29న నాగ్ పుట్టిన రోజు నాడు ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తారని భావిస్తున్నారు. ఆ రోజు నాగ్ చేయబోయేది ఎలాంటి కథ అన్నది మరింత క్లారిటీ రావచ్చు.



## అదితి మెరిసే చీర లుక్‌లో తలదాచుకుంది

# తళుకు బెలుకుల అందాలతో కట్టిపడేస్తున్న నిధి అగర్వాల్!



తెలుగు ,తమిళ చిత్రాలలో నటిస్తూ భారీ పాపులారిటీ సంపాదించుకున్న హీరోయిన్ లలో నిధి అగర్వాల్ కూడా ఒకరు. ఈ అమ్మడు 2017లో వచ్చిన 'మున్నా మైకేల్' అనే చిత్రం ద్వారా బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2018లో 'సవ్యసాచి' అనే చిత్రంతో నాగచైతన్యకు జోడిగా నటించి తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్ సినిమాలతో హీరోయిన్ గా భారీ పాపులారిటీ అందుకున్నది. 2021లో తమిళ సినిమా ఈశ్వరన్ తో ఎంట్రీ ఇచ్చిన నిధి అగర్వాల్.. ఆ తర్వాత ఎన్నో చిత్రాలలో నటించింది. ఇటీవల పవన్ కళ్యాణ్ తో హరిహర వీరమల్లు సినిమాలో కూడా నటించింది.అలా వరుస సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో కూడా అంతే యాక్టివ్ గా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. నిరంతరం అభిమానులను ఖుషీ చేసేలా తన అందచందాలతో ఆకట్టుకుంటూ ఉంటుంది. తన సినిమా అప్డేట్లనే కాకుండా తనకు సంబంధించిన ఎలాంటి విషయాన్నైనా తెలియజేస్తూ ఉంటుంది నిధి అగర్వాల్. ఇప్పుడు తాజాగా ఈ ముద్దుగుమ్మ క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంటున్న కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలకు క్యాప్షన్ గా సీతాకోకచిలుక సింబల్ ను జోడించింది. ఈ ఫొటోస్ చూసిన అభిమానులు నిధి అగర్వాల్ చాలా క్యూట్ గా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు.ఒక్కో ఫోటోలో ఒక్కో యాంగిల్ లో ఫోజులిచ్చిన నిధి అగర్వాల్.. మిర్రర్ పొదిగిన డ్రెస్ ధరించి.. తళుకు బెలుకుల అందాలలో పాక్షికంగా ఎద అందాలు చూపిస్తూ రెచ్చగొట్టింది.. చిన్నటి స్మైల్ తో ఈ ఫోటోలకు మరింత అందాన్ని జోడించండి. నిధి అగర్వాల్ షేర్ చేసిన కొన్ని సెకండ్లలోనే ఫోటోలు తెగ వైరల్ గా మారుతున్నాయి. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల విషయానికి వస్తే.. ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ చిత్రంలో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. ఈమెతోపాటు మాళవిక మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ప్రముఖ కమెడియన్ యోగి బాబు, బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ కూడా ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. మారుతీ దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా కొంత భాగం షూటింగ్ మిగిలి ఉంది.అందుకే డిసెంబర్ 5న విడుదల చేస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు వాయిదా పడింది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజ్ అవ్వడం ఖాయమని సమాచారం.నిధి అగర్వాల్ కెరియర్ విషయానికి వస్తే.. 2014లో యమహా ఫాసినో మిస్ దివా లో ఫైనల్స్ వరకు వచ్చి కిరీటం సొంతం చేసుకోలేకపోయింది. ఇక 2017లో టైగర్ ష్రాఫ్ హీరోగా వచ్చిన మున్నా మైఖేల్ అనే సినిమాతో హీరోయిన్ గా తొలిసారి అడుగులు వేసింది. ఇక సినిమాలే కాకుండా పలు మ్యూజిక్ వీడియో లు కూడా చేసింది.